(మహాభారతము)

విలంబినామసంవత్సరాయనము బహుళ ద్వితీయ

బుధవారం

జయప్రకాశ్ భావాలు

దేశాభివృద్ధి కృషి అన్ని పక్షాలకూ అవశ్యకర్తవ్యమనీ, అది ప్రజాస్వామిక పంచ్రదాయానుగుణంగా సాగాలంటే ప్రతిపక్షం అవసరమనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు స్థానిక స్వపరిపాలనా సంస్థల 4వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

"పరిశ్రమలు పెంపొందుతూ వున్న కొద్దీ వాటిని కొన్ని రంగాలలో కేంద్రీకరణం తప్పనిసరి అవుతూ వుంటుంది. అయితే, పరిపాలనలో అతి కేంద్రీకరణం ఆమలుపరచడానికి అవకాశం లేకపోలేదు" అని ఆయన ఈ సందర్భంలో వివేచనచేశారు.

రాష్ట్రప్రభుత్వాలలోను కేంద్ర ప్రభుత్వంలోను గూడా పని విషయంలో జరుగుతున్న ఆలస్యాలను గూర్చి మాట్లాడుతూ, ఇది చాలా భారంగా వున్నదని, ఈ ఆలస్యాలవల్ల కాలం వృథా కావడమేగాక, అనిశ్చితిగూడా పెరుగుతున్నదని చెప్పారు.

ఈ సమావేశానికి, వివిధరాష్ట్రాల పానిక స్వపరిపాలనామంత్రులు హాజరైనారు. కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ అధ్యక్షతవహించారు. ఈ సభలు మూడురోజులపాటు జరుగుతాయి.

ఈ సభను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ పంచాయతీల ప్రయోజనాన్ని గూర్చిగూడా మాట్లాడారు. పరిపాలనా ప్రజలకు సంబంధం కల్పన చేయడానికి ఇవి అవసరమని. ఆర్థిక వ్యవహారాలలో ప్రజల సంబంధాన్ని పెంచడానికి సహకారసంఘాలలాగానే, పరిపాలనా వ్యవహారాలలో ఈ పంచాయతీలు ప్రయోజనకారులు కాగలవని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే, ప్రజలకు, పంచాయతీలలోను, సహకార సంఘాలలోను మంచిశిక్షణ ఇవ్వాలని సూచించారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ మాట్లాడుతూ, జిల్లాయొక్క సర్వతో ముఖాభివృద్ధికి, స్థానిక సంస్థలు, వాటిల్లో పంచాయతీలు చాలా ముఖ్యమని చెప్పారు.

కేంద్ర సమాజిక శాసనమంత్రి శ్రీ ఎస్. కె. డేగూడా ఈ సభలో మాట్లాడారు.

పోప్ ఎన్నిక

మరినాలుగు 'బాలట్లు' వైఫల్యం

వాటికన్‌సిటీ అక్టోబరు 27: కొత్త పోప్‌ను ఎన్నుకొనే నిమిత్తం వాటికన్ భినంలో రహస్య సమావేశం జరుపుతున్న కార్డినల్స్ ఎనిమిది పర్యాయాలు ఓటు చేసినప్పటికి కూడా తమకు ఆంగీకారమైదరలేదని వేటరాత్రి పొగ సంకేతాల ద్వారా వెల్లడి చేశారు.

నిన్న శాలుగుసార్లు, ఈ వేళ నాలుగు సార్లు ఓటింగు జరిగినది.

ఓటింగు తిరిగి రేపు జరుగుతుంది.

ఈ రహస్య సమావేశంలో 51 మంది కార్డినల్స్ పాల్గొంటున్నారు.

నిన్నటివరకె వేటి పొగసంకేతాలలో పొరపాట్లు ఏమీ జరుగలేదు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

హైదరాబాదు, అక్టోబరు 28: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవరం నిన్న డాక్టరు గోపాలరెడ్డి అధ్యక్షతను సమావేశమై ప్రస్తుత సమావేశాన్ని సంక్రాంతికివాయిదాచేయాలని తీర్మానించారు.

1960 లో జరిగే రవీంద్ర శతవార్షికోత్సవానికి అకాడమీ తగు సహకారము చేయాలని తీర్మానించారు.

నన్నెచోడుని కవిత్వం, కాకతీయ శిల్పం గ్రంథాలను ప్రతిష్ఠపులను సవరించి ప్రచురించాలని నిర్ణయించారు.

గ్రంథాలయాన్ని స్వీకరించడానికి, అందులోని అపూర్వ తాళపత్రి గ్రంథాలను పరిశీలించి ప్రచురించాలని కూడా తీర్మానించారు.

అయితే ఒక్క విషయం. మన ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వ పక్షానికి దీటుఅయిన ప్రజాస్వామ్య లక్ష్య బద్ధమైన ప్రతిపక్షం అవసరమనే విషయం తెలిసిందే. ఇంతవరకూ చిల్లర ప్రతిపక్షాలు తప్ప అటువంటి ప్రతిపక్షం లేదు. బలీయమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కొన వలసి వచ్చినప్పుడు ప్రభుత్వ పక్షానికి ఒక కొత్త సంస్కారం కూడా కలుగుతుంది; కొత్త దృక్పథం తప్పనిసరిగా అలవడుతుంది. తద్వారా ప్రభుత్వ పక్షాన్ని సరిదిద్దే అవకాశం కూడా వారికి లభ్యమవుతుంది. అది పలువురకు అవగాహన అయ్యే కృషికూడా అవుతుంది.

అధికార వికేంద్రీకరణ

నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: హామ్యవాద సహకారపద్ధతి రాజ్యనిర్మాణంలో, అధికార వికేంద్రీకరణం అనివార్యమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు స్థానిక స్వపరిపాలనా సంస్థల 4వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

"పరిశ్రమలు పెంపొందుతూ వున్న కొద్దీ వాటిని కొన్ని రంగాలలో కేంద్రీకరణం తప్పనిసరి అవుతూ వుంటుంది. అయితే, పరిపాలనలో అతి వికేంద్రీకరణం అమలుపరచడానికి అవకాశం లేకపోలేదు" అని ఆయన ఈ సందర్భంలో వివేచనచేశారు.

రాష్ట్రప్రభుత్వాలలోను కేంద్ర ప్రభుత్వంలోను గూడా పని విషయంలో జరుగుతున్న ఆలస్యాలను గూర్చి మాట్లాడుతూ, ఇది చాలా భారంగా వున్నదని, ఈ ఆలస్యాలవల్ల కాలం వృథా కావడమేగాక, అనిశ్చితిగూడా పెరుగుతున్నదని చెప్పారు.

ఈ సమావేశానికి, వివిధరాష్ట్రాల పానిక స్వపరిపాలనామంత్రులు హాజరైనారు. కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ అధ్యక్షతవహించారు. ఈ సభలు మూడురోజులపాటు జరుగుతాయి.

ఈ సభను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ పంచాయతీల ప్రయోజనాన్ని గూర్చిగూడా మాట్లాడారు. పరిపాలనా ప్రజలకు సంబంధం కల్పన చేయడానికి ఇవి అవసరమని. ఆర్థిక వ్యవహారాలలో ప్రజల సంబంధాన్ని పెంచడానికి సహకారసంఘాలలాగానే, పరిపాలనా వ్యవహారాలలో ఈ పంచాయతీలు ప్రయోజనకారులు కాగలవని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే, ప్రజలకు, పంచాయతీలలోను, సహకార సంఘాలలోను మంచిశిక్షణ ఇవ్వాలని సూచించారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ మాట్లాడుతూ, జిల్లాయొక్క సర్వతో ముఖాభివృద్ధికి, స్థానిక సంస్థలు, వాటిల్లో పంచాయతీలు చాలా ముఖ్యమని చెప్పారు.

కేంద్ర సమాజిక శాసనమంత్రి శ్రీ ఎస్. కె. డేగూడా ఈ సభలో మాట్లాడారు.

'ఆహారోత్పత్తి పెంపుదలకు దేశాభిమానంతో కృషిచేయాలి'

దక్షిణ మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పంత్ విజ్ఞప్తి

తిరువేంద్రం, అక్టోబరు 27: అధికాహారోత్పత్తికి దేశాభిమానంతోను, పట్టుదలతోను కృషిచేయాలని దక్షిణ ప్రాంతీయమండలి చతుర్థసమావేశాన్ని ప్రారంభిస్తూ దేశీయాంగ మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్ విజ్ఞప్తిచేశారు.

ఆహార సమస్యను పార్టీ సమస్యగా పరిశీలించరాదనీ, రాజకీయ వివాదాలలోనికి దానిని తీసుకురారాదనీ ఆయన అన్నారు. దీనిని పార్టీలతో సంబంధంలేకుండా జాతీయసమస్యగా పరిష్కరించాలని కోరారు. మనం ఎదుర్కొంటున్న ప్రధానసమస్య ఇదేనని శ్రీ పంత్ అన్నారు. గోవాలోని పోర్చుగీసు కులలో బొగ్గుత్వాన్ని కలుగచేసిన సమస్యే ఈసమస్య పరిష్కారం ప్రాధ్యం అన్నారు. అధునాతన పరికరాలు, ఇతర విధానాలను అనుసరించడం మాత్రమేకాక, ఇందుకు పట్టుదల దేశభక్తిలో కృషిచేయడం అవసరమున్నారు.

ఈ సమావేశంలో ఆంధ్ర, మద్రాస్ కేరళ, మైసూరు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్ర తాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు, ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మద్రాసు తాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఆంతరంగిక శాఖ మంత్రి శ్రీ భక్తవత్సలం, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుతమీనన్ న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యర్, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ జెట్టి ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ హెగ్‌డే పాల్గొన్నారు.

పాలన కార్యదర్శులు, ప్రణాళికా సంఘ సలహాదారు శ్రీ వాజ్ సింగ్, కేంద్ర జలవిద్యుత్ సంఘ సభ్యుడు శ్రీ కేఎల్ రావ్ కూడా హాజరయ్యారు.

ప్రపంచంలో ఆధికంగా బియ్యం పండించే దేశాలలో ముఖ్యంగా సైబీరియా, జపాన్‌లలో పంటలు అధికంగా పండాయని శ్రీ పంత్ అన్నారు. జపాన్ ఇంచుమించు స్వయం పోషకత్వం సాధించిందనీ, కాని మనం ఆమేరకు సాధించలేకపోయామనీ అన్నారు. తమ పరిమిత భూభాగంలో జపాన్ వారు ఈ లక్ష్యాన్ని సాధించగా, మనం మాత్రం ఈ కృషిలో ఎందుకు కృషి కృత్యంలం కాలేమని ప్రశ్నించారు. ఇందుకు తీవ్రమైన కృషి అవసరమున్నారు.

ఈ నాలుగు రాష్ట్రాలకు ఉమ్మడి పోలీసుదళం ఏర్పాటు ప్రతిపాదనను ప్రస్తావించి, ఈ విషయమై పరిశీలన పూర్తిఅయిందనీ, నిర్ణయంకూడా ఈ సమావేశంలో తీసికొంటారనే ఆనుపం టున్నానని శ్రీ పంత్ అన్నారు.

ఈ రాష్ట్రాలలోని వాణిజ్య పంఘాలు ఈమధ్య జరిపిన సమావేశాన్ని ప్రస్తావించి, సహకార ప్రాతిపదికపై ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వంతో అనధికారులు కలిసి కృషి చేయడానికి ఇది అంగీకార సూచన అన్నారు. రాష్ట్రాలలో పరిశ్రమలు, వాణిజ్యం పెంపొందే అవకాశాలు అధికంగా ఉన్నాయనీ, దీనితోపాటు ఈ ప్రాంతంలో ప్రయోగ శాస్త్రాలలో శిక్షణ సదుపాయంకూడా ఉన్నదనీ అన్నారు.

వరదలను ప్రస్తావించి, ఆంధ్రలోని కడెం ప్రాజెక్టుకు కలిగిన ప్రమాదాన్ని మేర్కొన్నారు. ఇందువల్ల కృష్ణా, గోదావరి నదుల వరదల నిరోధానికి కట్టదిట్టమైన చర్యలు తీసికోవలసి ఉన్నదనీ, ఈ చర్యలు ఒక్క అంధ్రకే పరిమితంకారాదని అన్నారు. నదీ జలాల ఎనియోగం, డాం స్థలాల కేటాయింపు, నిపుణుల ఉపయోగం మొదలయిన వాటికి సంబంధించి వివిధ రాష్ట్రాల సహకార కృషి అవసరమన్నారు.

క్వీమాయ్ దివులపై చైనా శతఘ్నుల కాల్పులు

తైపే (ఫార్మోజా) అక్టోబరు 27: చైనా సైన్యాలు ఈ వేళ క్వీమాయ్ ఫిరంగుల కాల్పులు పాగించినవి.

చేసి సంఖ్యల లేదీలలో క్వీమాయ్ సమీపతీరంపైన, వివిధ ప్రాంతాలపై శతఘ్నుల కాల్పులు జరుగుతున్నవని చెప్పారు. రక్షణశాఖ మంత్రి మార్షల్ పింగ్ హే హువాయ్ (ఇండియా నివాసం) ప్రకటించారు. ఈ వేళ 27 వ తేది.

క్వీమాయ్ ద్వీప సమూహం పైన చైనా శతఘ్నుల దాడులు నేడు మొత్తం 76 పెల్స్ ప్రయోగించినవని, వాటిలో సగానికిపైగా క్వీమాయ్‌పైనే పడినవని లెక్కించినవి.

గతకొలది రోజులుగా వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా ఉన్న కారణంచేత కాల్పులు తగ్గించినట్లు తెలియవచ్చింది.

గతరాత్రి చీకటిపడిన తరువాత క్వీమాయ్‌కి సరఫరాలు అంద జేయడం సాధ్యం కాలేదు.

బగల్‌కోట్‌పట్టణంలో సంఘర్షణ

పోలీసులచే కాల్పులు: ఒకరి మరణం

బెంగళూరు, అక్టోబరు 28: బీజాపూర్ జిల్లా బగల్‌కోట్ పట్టణంలో ఆదివారం సాయంకాలం ఒక మసీదు ఎదుట సంఘర్షణ జరుగగా పోలీసులు తుపాకులు కాల్చారు. ఒకరు మరణించారు. ముగురికి దెబ్బలు తగిలినవని ఇక్కడి పోలీసు అధికారులు చెప్పారు. రెండువర్గాలమధ్య సంఘర్షణను పోలీసులు సరళాగా, పరిస్థితి అదుపులోకి రానందున పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిందిట. ముగురు పబ్లిక్ ఇన్‌స్పెక్టర్లూ, 12 గురు పోలీసులతో సహా మొత్తం 25 మందికి ఈ సంఘర్షణలో గాయాలు తగిలినవట.

అఖిల భారత మహిళాసభ

కాన్పూరు, అక్టోబరు 27: కాన్పూరులో వచ్చే డిసెంబరులో జరిగే అఖిల భారత మహిళాసభకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచీ, విదేశాలనుంచీ సుమారు 400 మంది ప్రతినిధులు వస్తారని అందజా. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు సంపూర్ణానంద్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆ వ్యాపసంఘానికి ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి అధ్యక్షుడు.

కాశ్మీర్ కుట్రనేరం

అబ్దుల్లా ప్రధాన ముద్దాయిగా కొత్తఫిర్యాదు

జమ్ము, అక్టోబరు 27: కాశ్మీర్ పట్టనేరంలో షేక్ మహమ్మద్ అబ్దుల్లాను ప్రధాన నిందితునిగా చేర్కొంటూ ప్రభుత్వం దాఖలుచేసిన కొత్త ఫిర్యాదు చెల్లదని నిందితుని తరఫున ఒక ఆరీని న్యాయస్థానంలో వాదించారు. ఈ అభియోగాన్ని విచారిస్తున్న ప్రత్యేక మేజస్ట్రేటు శ్రీ యస్. కె. హోర్ దీనిపై తదుపరి తీర్పు యిస్తారు.

ఈ అభియోగంలో తన తరపున వాదించటం కోసం తన న్యాయవాదిని పెట్టుకోటానికి వ్యవధి కావాలని షేక్ అబ్దుల్లా చెప్పినమీదట మేజస్ట్రేటు విచారణను నవంబర్ 12 వరకు వాయిదా వేశారు.

ఇంతకుముందు షేరా రోపకుల ప్రధాన న్యాయవాది శ్రీ మిత్తిర ముద్దాయిల తరఫున షేర్కొన్న ఆభ్యంతరాలకు జవాబుచెపుతు మొదట దాఖలుచేసిన ఫిర్యాదుకు అదనంగా మరోక ఫిర్యాదును దాఖలు చేయటం న్యాయసూత్రం ప్రకారం తిప్పకొడన్నారు.

మాడ్రిడ్‌కు విజయలక్ష్మి ప్రయాణం

లండన్, అక్టోబరు 26: ఇక్కడి భారతీ హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్, స్పెయిన్‌లోగూడా రాయబారి పదవిని స్వీకరించటానికి మాడ్రిడ్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ మె స్పెయిన్‌లో ఒక వారం రోజులుండి, యిం 30 వ జనవరిలో ఫ్రాంకోకు, తమ అభిజ్ఞాపత్రాలను సమర్పిస్తారు.

నిశితమైన జ్ఞాపకశక్తిగల శ్రీ రామేశం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జోహార్లు

హైదరాబాదు, అక్టోబరు 27: "శ్రీ కొ రామేశంగారికి వికలమయిన జ్ఞాపకశక్తి పుట్టిక. అమితమయిన జ్ఞాపకం పురుషుకు పేటల్లు చేతుకుంటుకున్న మరచి పోయేట్లుగా చేయటం మాత్రం కాదు" అని ఆంధ్రహైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొండారెడ్డి జోహారు అర్పిస్తూ అడ్వకేటు జనరల్ శ్రీ చుబ్బారావు పరపరాజు చెప్పారు.

దనరా కేసుల ఆనంతరం ఇవ్వాళ ఉదయం హైకోర్టు సమావేశం అయినప్పుడు శ్రీ పరపరాజు శ్రీ రామేశం మరణ ప్రస్తావన చేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. భక్తవత్సలరెడ్డి, న్యాయిలు పి. పర్వతీశ్వరాయణ రాజు, ఖమీర్ హుస్సేన్‌లతోపాటు పుల్ బెంచి అడ్వకేటు జనరలు ప్రభృతులు నివాళులు అర్పించారు.

ఆ తరువాత తమ తరపున, సోదర న్యాయమూర్తుల తరపున అడ్వకేటు జనరలు ప్రస్తావనతో ఏకీభవించి తమ విచారమును ప్రకటించారు.

శ్రీ పరపరాజు ఇంకా ఇల్లా అన్నారు: "శ్రీ వేపా రామేశం మరణవార్త 'జాతిస్మరణం ధ్రువం' అనే గీతా వాక్యాన్ని జ్ఞప్తికి తెచ్చింది. మృత్యువుకు చిన్న పెద్దలంటి తేడాలు ఏమీ లేవు. రామేశంగారు 84 వ ఏట వృద్ధాప్యంలో పోయినా వారు తేని లోటు తీరదు. రామేశంగారి ప్రతి చిన్న విషయం గూర్చి ఆతి శ్రద్ధ వుండేది. శ్రీ అలాది అంబారువుండెవారు, ప్రతి రతిమనుసొప్పించకుండా పండిత నిర్ణయమును వాదించేవారు. 1920 పంతొమ్మిదివందల యిరవై సంవత్సరం నవంబరు 11 తేదిన శ్రీ రామేశం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ఆయ్యారు. తారినియామకం పర్వజనా మోదం పొందింది. ఆయన జ్ఞాపకశక్తి ఆపారం. ఆశ్చర్యకరం. ఆయనను జ్ఞాపకం పుంచుకు పెట్టలు చేయటంకన్న మరచిపోయేటట్లు చేయటం కష్టం. ఏ విషయం ఒక విషయంపై స్వతంత్రంగా ఆలోచించవలసి వచ్చినప్పుడు ఒక్కొక్కప్పుడు ఆయనకు ఈ మహాశక్తి ఆడ్డంగా వుంటూవుండేదికూడా. సోదర న్యాయమూర్తులకు, న్యాయవాదులకు ఎంతో సహకారిగా వుండేవారు ఆయన పరస్వతోగాని ఎదుటివారిని శాసించే లక్షణం లేదు. అందువలన ఆలవ్యాలను తిమించటంలోనూ, వాయిదాలు ఇవ్వటంలోనూ ఉదారంగా వుండేవారు. ఎవరిఎడల కఠినంగావుగాని, ఆసూయాద్వేషంగాని ప్రవర్తించేవారుకారు. తన మంచితనాన్ని న్యాయవాదులు దుర్వినియోగం చేస్తున్నట్లుకూడా తెలిసినా న్యాయం జరగటం ప్రధానంగా భావించేవారు. న్యాయం చేయుటకు వారికి చట్టాలు ఆడ్డంకావచ్చేవి కావు. తమకు ఏది న్యాయం అని తోస్తే అది చేసేవారు.

ఆయన ధీశక్తికి నిదర్శనంగా వుండే అనేక తీర్పులు వున్నాయి. న్యాయవాదులతో వాదించటం చర్చించటం వారికి పరదా అయినా ఉద్రేకం కించిత్ అయినా వుండేదికాదు.

శ్రీ రామేశంగారిని 'సజీవపర్యవ్వం' అని చెప్పవచ్చు. ఇంతి జాని అయినా హిందూ పాంప్రదాయమైన విషయం వుండేది. వారి వివయాన్ని, వ్యక్తిత్వం జటిలానతగా భావించిన వందల్ల్లు కూడా లేకపోలేదు.

ఇక న్యాయస్థానం వదిలితే రామేశంగారికి ఆభిమాన విషయాలు గణితం, సత్కీర్తశాస్త్రం, సంతాన నిరోధం ఆభివృద్ధి మున విషయాలు. ఏ విషయంలోనైనా ఇచ్చే నిమగ్నమై పోయే తీరవ వుండేది."

ప్రధాన న్యాయమూర్తి తమ సంతాపం వెల్లడించి శ్రీ రామేశం పర్వశోగాలు, గౌరవం ఆనుభవించి వ్యవహారంలో పోయినవాడు తిరిగిరాడని, ఆయన పరస్వతోగాని ఎదుటివారిని శాసించే లక్షణం లేదు. ఆందువలన ఆలవ్యాలను తిమించటంలోనూ, వాయిదాలు ఇవ్వటంలోనూ ఉదారంగా వుండేవారు. ఎవరిఎడల కఠినంగానైనా, ఆసూయాద్వేషంగానీ ప్రవర్తించేవారుకారు. తన మంచితనాన్ని న్యాయవాదులు దుర్వినియోగం చేస్తున్నట్లుకూడా తెలిసినా న్యాయం జరగటం ప్రధానంగా భావించేవారు. న్యాయం చేయుటకు వారికి చట్టాలు అ

పరిచయం ఎక్కువైతే సద్భావం పెంపొందుతుందా? సంఘర్షణలు రావచ్చా?

అంతర్జాతీయ విమాన యాన సౌకర్యాల సంఘంలో శ్రీ నెహ్రూ ప్రశ్న

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ప్రయాణసౌకర్యాలు పెంపొందితే ఒక దేశానికి మరొక దేశానికీ నన్నిహిత సంబంధాలెక్కువైనకొద్దీ పరస్పర సహకారానికి దోహదం ఏర్పడుతుందా? లేక సంఘర్షణలు ఇంకా ఎక్కువవుతవా? అని అంతర్జాతీయ విమానయాన సౌకర్యాల సంఘం 14 వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

వివిధదేశాల ప్రజలను సన్నిహితులను చేయడంద్వారా లేదా సోలెయలో పరస్పర పద్ధతిని పెంపొందించటం చేసుకొన్నందుకు విమానయాన సౌకర్యాల పట్ల శ్రీ నెహ్రూ ప్రశంసించి ఇంకా ఇట్లా అన్నారు: "ఈ కృషి సర్వతోముఖంగానూ కొనసాగడం గొప్ప విషయం. ముఖ్యంగా పరస్పర సద్భావాన్ని పెంపొందించడానికి ఈ కృషి మరీ ప్రధానమైనది."

సమావేశానికి 250 మంది ప్రతినిధులు వచ్చారు. 86 విమానయాన సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సమావేశం ఆసియా దేశాలలో జరగడం ఇదే మొదటిసారి. అంతర్జాతీయ విమానయాన సంఘంలో ప్రాతినిధ్యంగల 50 దేశాలపతాకాలను సమావేశ మందిరంలో అలంకరించారు. ఉపరాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ ముఖ్యఅతిథులు సమావేశానికి వచ్చారు.

ప్రయాణ సౌకర్యాలవంటివి ఎక్కువై ఒక దేశంలోని ప్రజలు మరొక దేశంలోని ప్రజలు ఇరువురకటి కంటే ఎన్నిహితులైనొద్దీ పరస్పర సహకారాలు పెంపొందేందుకు దోహదం ఏర్పడాలా లేక సంఘర్షణలు ఎక్కువ కావాలా అని ప్రారంభోపన్యాసంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రశ్నించారు.

ప్రతినిధులకు భారత రవాణా సౌకర్యాల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ స్వాగతం చెప్పారు. 'జెట్' విమానాలూ త్వరగానూ, సుఖంగా ప్రయాణించే విధంగా తీసుకురావడంలో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను విశ్లేషించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు ప్రతినిధులకు శ్రీ పాటిల్ ధన్యవాదాలు తెలిపారు. విమానయానంలో ఇప్పటికంటే ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టగలిగిన స్థితి రాదని ఆశిస్తున్నామన్నారు శ్రీ పాటిల్.

అంతర్జాతీయ విమానయాన సౌకర్యాలసంస్థ అధ్యక్షుడయిన స్పెయిన్ ప్రతినిధి డాక్టరు ధాసస్ ధిలిగోసుంచి శ్రీ జె. ఆర్. డి. టాటాకు ఇవార్డు వచ్చింది. విమానయానంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రయాణికులపట్ల ఈ సంస్థలో సభ్యత్వంగల కొన్నాళ్లనాని వస్తువులు చెల్లించేవారిపట్లా పంస్థ బాధ్యతలు ఎక్కువ అవుతున్నవని శ్రీ టాటా అన్నారు. ప్రయాణికులు చెల్లించే డబ్బును నిర్ణయించే పందర్భంలో-ఈ సంస్థ నిబంధనలను తయారు చేసి, ఆయా దేశాలకు సిఫార్సులు చేస్తుంది - ఛార్జీలను ఆయా దేశాల ప్రభుత్వాలే నిర్ణయిస్తవని శ్రీ టాటా అన్నారు. జెట్ విమానాలూ, టర్బోప్రాప్ విమానాలు రావటంతో వచ్చే రెండుపంథత్సరాలలో విమానయానాలలో రాగల మార్పుల పంగతిని శ్రీ టాటా ప్రస్తావించారు. వీటన్నింటినీ దృష్టిలో పెటుకొని, పెట్టుబడి పంగతిని గునించి ఈనాడు విమానాలలో ప్రయాణంచేసే ఆవకాశంలేని లక్షలాది ప్రజలకు అందుబాటులో ఉండేట్టు ఛార్జీలను ఇంకా తగించడానికి వీలవుతుందేమో నన్న ప్రశ్నను ఈ సమావేశం పరిశీలించాలన్నారు. వీలైనంత ఎక్కువమందికి వీలైనంత ఎక్కువ సేవ చెయ్యడానికి, చేయగలిగినదంతా చెయ్యాలనే ప్రశ్ననుకూడా సమావేశం పరిశీలించాలన్నారు.

ఈ సంస్థలో మొత్తం 80 దేశాల విమానయానసంస్థలకు సభ్యత్వం ఉన్నది. అందులో మధ్యప్రాచ్యం, ఇరానినిండా 10 ఆసియా దేశాలసంస్థలు ఈసంస్థ ఆశీర్వాదం తమ విమానాలపై ఎగురవేస్తున్నవని అంతర్జాతీయ విమానయానసంస్థ డైరెక్టరు జనరల్ పర్ విలియమ్ పి. హిల్‌డ్రెడ్ వివరించారు. అణుశక్తి జనాభా పెరుగుదలవంటి వాటివల్ల విమానయాన నిర్వహణాలో రాగల మార్పుల పంగతినికూడా ఆలో చించటం అవసరం అన్నారు.

ఉదయం బహిరంగసభా వేశం తిరువాతి ఒక గదిలో చిన్న సమావేశం జరిగింది. గురువారందాకా జరిగే ఈ సమావేశాలలో డైరెక్టరు జనరల్ నివేదికనూ, కార్యవర్గం నివేదిక, ఫ్లాయింసంఘం, ఆర్థిక సంఘం తిదితర సంఘాల నివేదికలనూ పరిశీలిస్తారు.

శుక్రవారం జరిగే తుదినమా వేశంలో తీర్మానాలు పరిశీలనకు వస్తవి. టోక్యో లో 1959 లో జరిగే సమావేశానికి కొత్త అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది. 1960 లో సమావేశం ఎక్కడ జరుగుతుందీ నిర్ణయిస్తారు.

తుని - వాల్తేరు మధ్య మరమ్మత్తులు పూర్తి

రాయపూర్ విమానంగా కలకత్తా వెళ్ళిన మెయిల్ వ్యాగన్

మద్రాస్, అక్టోబరు 28: కలకత్తా మెయిలు మామూలు మార్గాన పరాపరి నడవటానికి మరో రెండు మూడు రోజులు పట్టవచ్చునని తెలుస్తోంది.

తుని - వాల్తేరుమధ్య మరమ్మత్తులు పూర్తయినందున నిన్న సాయంత్రం మద్రాసులో బయలుదేరిన కలకత్తా మెయిల్ వాల్తేరు, విజయనగరం, రాయపూర్ మీదుగా వెళుతోంది. అలాగే 27 తేదీన హౌరాలో బయలుదేరిన మెయిలుకూడా మళ్ళింపు మార్గంలోనే నడుస్తుంది అని దక్షిణ రైల్వే అధికారుల ఒక ప్రకటన చేశారు.

"29 వ తేదీ నుండి దక్షిణరైల్వేలో ఎ లేరు వరకు పాసింజరు బళ్ళు మామూలుగా నడుస్తాయి. ఇంతవరకు తునివరకు వెడుతున్న హైదరాబాదు - హౌరా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, అనకాపల్లి వరకు వెడుతున్న మద్రాసు - వాల్తేరు పాసింజరు రైళ్లు ఇవ్వాళినుండి వాల్తేరు వరకు వెడతాయి. 28 వ తేదీ నుండి కాకినాడ - విజయవాడ కొత్తలైన్‌లో హైదరాబాదు - పూరీ పాసింజరు నడుస్తుంది. ఈ రైళ్ళు 28 తేదీన తుని వరకు 29 తేదీ తిరువాతి పజయనగరం - శ్రీకాకుళం మార్గం సరి అయ్యేవరకు వాల్తేరు వరకు నడుస్తాయి. అంతవరకు హౌరా నైపునుండి రైళ్ళు పలాసావరకూ త్రం నడుస్తాయని ఆగ్నేయ రైల్వే తెలియజేశారు." అనికూడా రైల్వే అధికార్ల ప్రకటనలో వుంది.

అమెరికన్ వ్యాపార ప్రతినిధివర్గం

చేనేత, చేతి తయారీ వస్తువుల ఎగుమతి అవకాశాల పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 28: అమెరికా రంగాలకు చెందిన వ్యాపార సంస్థలతో కూడిన ఒక వ్యాపార ప్రతినిధివర్గం భారతదేశంలో పాటుకు వారాలపాటు పర్యటిస్తారు.

భారతదేశంలోని చేతి తయారీ వస్తువులను, చేనేతవస్త్రాలను అమెరికాకు ఎగుమతి చేయడంలోగల సమస్యలను పరిశీలించి ఫలహాలు పొందడానికి భారతప్రభుత్వం యీ ప్రతినిధివర్గాన్ని ఆహ్వానించింది.

ఈ ప్రతినిధివర్గం సభ్యులు తమ పర్యటనలో శ్రీనగర్, హైదరాబాదు, బెంగుళూరు, మద్రాసు, బొంబాయి, కలకత్తా, వారణాసి నగరాలకు వెడతారు. ఆయా నగరాలలోని చేతి తయారీ వస్తువులను, చేనేతవస్త్రాలను చూచి, అక్కడి వ్యాపారులతో పరిచ యింపులు జరుపుతారు. ఈ ప్రతినిధి వర్గంలో స్త్రీల దుస్తులు, ఆటగాండ్ల దుస్తులు, బహుళాకరణ వస్తువులు, గృహాలంకరణ వస్తువులు మొదలైన వేర్వేరు వాటిలో ప్రత్యేకకృషి చేసిన వారున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో పోలీసు కాల్పులు

ఒక వ్యక్తి మరణం

కలకత్తా, అక్టోబరు 27: జలపాయ్‌గురి జిల్లాలోని మాసిమరా వద్ద నిన్న పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. ఏడుగురు గాయపడ్డారు. వీరిలో ఒక స్త్రీకూడా ఉంది. ఇద్దరు పోలీసుకు ద్యోగులు ఆరుగురు కొంత సెబుల్స్‌కూడా గాయపడ్డారు. తీవ్రంగా గాయాలు తిగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

మలబారి, పరిసర తేయాకుతోటల కార్మికులు మాసిమరా తేయాకుతోట లోనికి విరాళాలు ప్రోగుచేసేందుకు ఆ తోటయజమానుల అనుమతి లేకుండా వెళ్లారు. వీరికి రిట్రెంచ్‌మెంటు సోషలిస్ట్ పార్టీ వాయకుడు మహమ్మద్ జహాంగీర్ వాయకత్వం వహించారు. అను మతి లేకుండా ప్రవేశించడంవల్ల సంఘర్షణ బయలుదేరింది. సుమారు ఐదు వేలమంది కార్మికులు పోలీసులను చుట్టు ముట్టారనీ, అందువల్ల శ్రీ జహంగీర్‌ను అరెస్టుచేశారనీ ఇక్కడి పోలీసు కార్యాలయానికి వార్త వెంది. దినివల్ల ఘటిత నష్టాలు పోయిందనీ, అందువల లా కీలను ప్రయోగించడం, బాష్పవాయు ప్రయోగం, కాల్పులు జరపవలసివచ్చిందని ఈ వార్తలు తెలుపుతున్నాయి పోలీసులు ఒక స్త్రీతో సహా నలుగురు గాయపడినవారిని అరెస్టుచేశారు. ఈ ప్రాంతంలో 144 వ సెక్షన్‌ను అమలు చేశారు.

పోస్టల్ ద్రవ్యం దుర్వినియోగ నేరం

కొరంచేడు బ్రాంచి పోస్టు మాస్టరు నిర్బంధి

బాపట్ల, అక్టోబరు 28: కొరంచేడు బ్రాంచి పోస్టుమాస్టర్ శ్రీ పి. జోసెఫ్, పోస్టల్ ద్రవ్యం రు 4859-88 న. పై. దుర్వినియోగం చేశాడంటూ పర్చూరు పోలీసులు దాఖలుచేసిన నేరం బుజువు కాలేదు.

ఈ నేరాన్ని అడవపు జిల్లామున్సిఫ్ శ్రీ ఎ. నారాయణరెడ్డి విచారించి, బ్రాంచి పోస్టుమాస్టర్ డబ్బు దుర్వినియోగం చేయలేదని తీర్పు చెప్పి ముద్దాయిని విడుదల చేశారు.

ఈ కేసు వివరాలు: పోస్టల్ ఇన్స్పెక్టరు కొరంచేడు బ్రాంచి పోస్టాఫీసు పల్లి, రొక్కం నిల్వలు తనిఖీ చేయగా, రు 4859-88 న. పై. ఆజమా లేదు. ఈ డబ్బు ఏపెనిదీ పోగు మాట్లరు పరిశీలించి చెప్పలేకపోయారు; అంతటితో డబ్బు దుర్వినియోగం తరచి నలు వేరొకరిపై జరిగింది.

'గోదావరిలో మునిగిన లాంచీ జాడ తెలిసింది'

ప్రయాణీకులకు, సామానుకు వేరువేరు లాంచీ లుండాలని సూచన

రాజమండ్రి, అక్టోబరు 26: రెండురోజులపాటు నిర్విరామంగా అన్వేషణ జరిపించినమీదట, మొన్న 24 వ తేదీన యిక్కడ గోదావరిలో మునిగిపోయిన రాజమండ్రి - పోల వరం లాంచి జాడ తెలిసింది. పబ్లిక్ వర్క్స్‌శాఖ స్టీమరు, 'ఆర్థర్ కాటన్' యీ లాంచి ఎక్కడ మునిగిందీ కనిపెట్టింది.

మునిగిపోయిన లాంచీని, దొక్కు లులతో పైకి లేవనెత్తిటంలో సీమగు చుక్కానికడ్డీ ఒకటి విరిగిపోయింది. పైకి తీసిన లాంచీచెక్కలు ప్రవా వేగంలో కొట్టుకొని పోయాయి లాంచీ మునిగిపోయినచోట 22 అడు గుల లోతుఉంది. లాంచి మీదుగా 11 అడుగుల నీరు ప్రవహిస్తున్నది. తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి, పబ్లిక్ వర్క్స్, పోలీసు, రెవెన్యూశాఖల ఉద్యోగులతో కలిసి యివాళి లాంచీ ఆన్వేషణకు వెళ్లారు. కాసనసభ్యుడు డాక్టర్ వీ. బి. సాగ్ శ్వరరావు, స్వామీ కొగుణ్యానంద, యింకా యితర అనధికారులుగూడా యీ అన్వేషక బృందంతో కలిసి వెళ్లారు.

ఇంకా యీ ప్రమాదంలో మునిగి పోయినవారిని, సామానును వైకితీయటం కోసం, అలమూరునుంచి గజ యీతగాండ్రను పిలిపిస్తున్నారు.

ఇవాళి మరొక కోవం దొరికింది. మూటాలకు కొందిన చక్రవర్తుల రంగనాయకమ్మ ఏజెన్సీకొడుకు అబ్బీదని, దీనిని గుర్తించారు. తల్లి, మరో ముగ్గురు పిలలకోవాలు యింకా దొరకవలసి ఉంది.

ప్రమాదాల వివరాలు

'లాంచి రాజమండ్రి వదలేటప్పటికే, పోలవరం పంథికూగాను వేయబడిన సరుకులు-ఉల్లిపాయలు, మిర్చి, కంద, చెము అరటికాయల బస్తాల తోనూ-నూకలబస్తాలతోనూ మూటుగా వున్నది. శుక్రవారము సాయంత్రము 2-30 గంటలకు యింత మూటుగా సరుకులతో, 80 మంది ప్రయాణీకులతో, 8 గురు సిబ్బందితో బయలుదేరినప్పటి నుంచి ప్రక్కచెక్కలవాదనుంచి నీరులోపలికి ఒక్కొక్క చోటులో చేరుతూంటే కొంతమంది ప్రయాణీకులు ఆకురతి పలికిచ్చారు! ప్రవాహానికి ఎదురు ప్రయాణంలో ఆటకరువుల (ప. గోదావరి) వరకూ పోవడానికి 4 గం. పాంతిం అవుతుందనీ, అంతవరకు లాంచీలు ఒక ప్రక్కన ఆపి వుంచాలనీ, లాంచీ యజమానులు చెప్పారు. ఈ ప్రయాణంలో ఆటకరువుల

అధికారంలో ఉను నడువడిక

విచారణకు సంఘం: ఆయన ప్రార్థనవిఫలమే

రంగూన్, ఆక్టోబరు 26: అధికారంలో వున్నకాలంలో తాను ఎంతో నిజాయితీగాను, పవిత్రంగాను, వున్నాడని బర్మా ప్రధాని ఊ నుసే చేసిన విజ్ఞప్తి ఫలించలేదు.

తాను అధికారంలోకి వచ్చినప్పుడు బజిలో వీధివాడిగా వచ్చాను. అధికారంలోంచిగూడా వీధివాడిగానే కీర్తికి దిగుతున్నాను అన్నారు.

అంతేగాక, ఊ నుపై, బర్మా అధ్యక్షుడు, అధికారంలో వుండగా తన పదవీకాలంలో ఎటావున్నదో పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించవలసిందిగా గూడా కోరివున్నారు. ఆ కోర్కెను మన్నించి, బర్మా అధ్యక్షుడు ఆటువంటి సంఘాన్ని గూడా నియమించారు.

ఊ నుపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన ప్రధానమంత్రిగా వున్నారు.

రంగూన్లో ప్రదర్శనలు

ఊ నుపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన ప్రధానమంత్రిగా వున్నారు.

పరిపాలన మార్పుకు నిరసనగా

రంగూన్, ఆక్టోబరు 26: ఇటీవలే ముగిసిన వారం పరిపాలనా నిర్వహణాధికారాన్ని సైన్యాధ్యక్షుడు జనరల్ నీవిన్‌కు బర్మా ప్రధాని ఊ నుసూ ఒప్పగించినప్పుడు. అందుకు నిరసనగా రంగూన్‌లో మతిప్రచారకులూ, విద్యార్థులూ, ముఖ్యులూ, కార్మికోద్యమ నాయకులతో సహా మొత్తం ఆయిదువేలమంది ఇవాళ్టి ప్రదర్శనలో జరిపారు.

"సైనిక పరిపాలనవద్దు" అనే నినాదాలుగల ఎర్రటి పతాకలు ప్రదర్శకుల చేతులలో ఉన్నవి. పైలు పొడవునా ఈ ప్రదర్శకులు రెండ్లుమైల పొడవునుంటారు. ఈ ప్రదర్శనకు ఎటువంటి ఆటంకమూ కలుగకుండా పోలీసులు చూస్తూ నుంచున్నారు.

ఇవాళ్టి ఉదయం మళ్ళీ ప్రధానియంగా మళ్ళీ ఒక ప్రకటన చేశారు. అరు నెలలపాటు మాత్రమే ప్రధాని పదవిని జనరల్ నీవిన్‌కు ఒప్పగిస్తున్నానని ఆ ప్రకటనలో వివరం చేశారు. ఆతరువాత స్వేచ్ఛగా దేశం అంతటా ఎన్నికలు జరిపే వీలు ఉంటుందని బర్మా ప్రధాని అభిప్రాయం.

పేరుమోసిన పంజాబ్ దొంగవ్యాపారి కల్పవైద్య

అమృతసరము, ఆక్టోబరు 26: అమృతసరము జిల్లాలోని కక్కర్ గ్రామంలో దొంగవ్యాపారానికి పేరు మోసిన బచిత్తర్ సింగ్ అనే వ్యాపారిని పోలీసులు కాల్చిచంపారు.

ఈ వ్యాపారి పోలీసులు ప్రయత్నిస్తూ

విమానాలకు టర్బైన్ శక్తి

ఉపయోగాన్నిగూర్చి సర్వేలియం వివరణ

న్యూఢిల్లీ, ఆక్టోబరు 26: విమాన ప్రయాణాలను చౌకచేసే నిమి తిము, యాత్రా పరిశ్రమను అధికం చేసే నిమి తిము ప్రపంచంలో అన్ని దేశాలలో విమానయాన వ్యాపారులు, టర్బైన్ శక్తి వాడకం పెంపుకు మొగ్గుచున్నారని అంతర్జాతీయ విమాన రవాణా సంఘం డైరెక్టరు జనరల్ సర్ విలియం హిల్ గ్రీడ్ పై సంఘం కార్యాలయ వార్షిక నివేదికలో వెల్లడి చేశారు.

టర్బైన్ ఇంజన్లను వాడటంవల్ల జెట్ విమానాలలోను ప్రాప్ జెట్ విమానాలలోను గూడా రవాణా ఖర్చులు తగ్గుతాయని, అందువల్ల విమానం ఛార్జీలు తగించి ప్రయాణాలకు అధికమై ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చునని గూడా ఆయన అన్నారు.

భారత ప్రమాణీకరణ మహాసభ

న్యూఢిల్లీ, ఆక్టోబరు 26: ఢిల్లీలో నవంబరు 24 నుంచి 29 వరకు జరుగనున్న భారతి ప్రమాణీకరణ మహాసభలో వాడకంద్వారాలకు, ఉత్పత్తిదార్లకు, ఉత్పత్తులకు సంబంధించిన పలు సమస్యలను గూర్చి చర్చలుజరుగుతుంది. ఈ సమావేశం ఆరురోజులపాటు జరుగుతుంది. దీనికి ప్రధానమంత్రి ప్రారంభోత్సవం జరుపుతారు. సరుకుల ప్రమాణీకరణకు తీసుకోవలసిన చర్యలను చరించి సాంకేతికులు, మాన్యేజర్లు, వ్యాపారస్థులు, పారిశ్రామికులు ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు.

జలాశయాలలో నీరు ఆవిరైపోకుండా నివారణ

న్యూఢిల్లీ, ఆక్టోబరు 27: కాల్వలలోను, జలాశయాలలోను నీరు ఆవిరైపోకుండాను, కొరిపోకుండాను నివారించడం విషయమై, మద్రాసు, పంజాబులలో ఇటీవల ఆసక్తికర ప్రయోగాలు జరిగాయి. హైడ్రాక్సిస్టండెకనాల్ అనుబడుతూ పొలానికి నీరు అందేలోపల సూటికి 10 వంతుల మొదలు 50 వంతుల వరకు జలసంపద మైపోతోందని అందరూ.

రిజర్వాయర్లలో జలవిస్తృతిని బట్టి, తీవ్రతా తీవ్రతలనుబట్టి నీటిమట్టం రెండుగుల నుంచి రెండుగుల వరకు తగిపోతూ ఉంటుంది.

జలాశయాలలోను లోతట్టు కాల్వలలోను నీరు ఎంతవరకు సేలలోకి యింకిపోతుంది అనేది ఆ ప్రాంతపు భూమి స్వభావాన్ని బట్టి ఉంటుంది. రాజస్థాన్‌వంటి అవాసృష్టి ప్రాంతాలలో నీరు ఎక్కువగా యింకిపోతుంది.

కాల్వలను ఆస్ఫాల్టు తోగాని, యిటుకలతోగాని, రాళ్ళతోగాని చుట్టాచేయడం మంచిపద్ధతి అనీ, అందువల్ల ఖర్చు కలిసిరాకపోయినా కాలక్రమేణ చుట్టాఎక్కువ పరిశీలం మాదా మనుతుందనీ, కొన్ని ప్రయోగాలవల్ల తేలింది. వీటన్నింటకంటే సిమెంటు కాంక్రీటుతో నుపొలవు ప్రస్తుతపు పద్ధతి అయినా, అందుకు డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుంది. సెటిల్ అల్కహాల్‌వంటి పదార్థాలను జలాశయాలలో చలివట్టాయి కే, వీటి ఆవిరైపోవడం తగుతుందని కొన్ని ప్రయోగాలు సూచిస్తున్నాయి. ఈ ప్రయోగాల ఫలితం త్వరలో తెలుస్తుంది.



కేంద్ర ప్రభుత్వ గనులు, ఖనిజతైలాల మంత్రి శ్రీ కె. డి. మాలవ్య, రవాణా రోజులపాటు రష్యా, హాలండ్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, రుమేనియాలలో పర్యటన ముగించుకొని, పాలం విమానాశ్రయంలో దిగినప్పుడు, ఉక్కు-గనులు, ఇంధనశాల మంత్రి పద్దార్ స్వరణ్ సింగ్ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

సూపే అన్వేషణకు ఇటలీ సంస్థ సహాయం

చర్చలకు త్వరలో నిపుణుని రాక: మాలవియా వెల్లడి

న్యూఢిల్లీ, ఆక్టోబరు 26: బీహార్‌లో బరౌనీవద్ద ప్రభుత్వం ఏర్పాటుచేయదల్చిన నూనెశుద్ధి కర్మాగారం విషయమై తాము పర్యటించిన వివిధ యూరోపియన్ దేశాలు, ప్రోత్సాహకరమైన ప్రతిపాదనలు చేసినట్లు, భారతీయులను, నూనెశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవియా చెప్పారు.

అయితే యీదేశాలు ఎలాంటి సహాయం చేయదలచింది వెల్లడించటానికి వీరు నిరాకరించారు. 'ఈ ప్రతిపాదనలను అన్నిటినీ ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తుంది అనుకూలమైన వాటిని మాత్రమే చర్చించాలని కేంద్ర మంత్రి వెల్లడి చేశారు.

ఇంకా యొప్పుకవ త్రిభుజక పుయంత్రాలు, తిదితిరా సాధన సామగ్రి ఉంచే సిని వింటనే నూనెను ఉత్పత్తి చేయటానికి వీలుంటుందన్నారు. దీనికి కావలసిన యంత్రాలను దేశంలో ఉత్పత్తి చేసినప్పుడే నూనె అన్వేషణ, ఉత్పత్తి కార్యక్రమాలు శీఘ్రంగా జరుగుతాయన్నారు.

నూనె అన్వేషణ విషయంలో ప్రపంచంలోనే పెద్ద ప్రైవేటు సంస్థ అయిన రాయల్ డచ్ షెల్ కంపెనీ ప్రతినిధులు ఇటీవల తనను కలిసినట్లు, వారు నూనె అన్వేషణ పనులకు కావలసిన యంత్రాలను తయారు చేయటంలోనూ, భారతీయ జిజ్ఞానికి ఎలాంటి సాధనసామగ్రి అవసరమయ్యేదీనిలోనూ, తమ పర్యటనలలో చర్చించినట్లు కేంద్ర మంత్రి వెల్లడి చేశారు.

ఇంకా యొప్పుకవ త్రిభుజక పుయంత్రాలు, తిదితిరా సాధన సామగ్రి ఉంచే సిని వింటనే నూనెను ఉత్పత్తి చేయటానికి వీలుంటుందన్నారు. దీనికి కావలసిన యంత్రాలను దేశంలో ఉత్పత్తి చేసినప్పుడే నూనె అన్వేషణ, ఉత్పత్తి కార్యక్రమాలు శీఘ్రంగా జరుగుతాయన్నారు.

నూనె అన్వేషణ విషయంలో ప్రపంచంలోనే పెద్ద ప్రైవేటు సంస్థ అయిన రాయల్ డచ్ షెల్ కంపెనీ ప్రతినిధులు ఇటీవల తనను కలిసినట్లు, వారు నూనె అన్వేషణ పనులకు కావలసిన యంత్రాలను తయారు చేయటంలోనూ, భారతీయ జిజ్ఞానికి ఎలాంటి సాధనసామగ్రి అవసరమయ్యేదీనిలోనూ, తమ పర్యటనలలో చర్చించినట్లు కేంద్ర మంత్రి వెల్లడి చేశారు.

వాషింగ్టన్‌కు చాగ్లా ప్రయాణం

అమెరికాలో భారత రాయబారి

బొంబాయి, ఆక్టోబరు 26: అమెరికాలో భారతరాయబారిగా నియమితులైన శ్రీ యమ్ సి. చాగ్లా, సెటిల్‌మెంట్ లండన్‌కు బయలుదేరి వెళ్లారు. వీరు అక్కడినుంచి వాషింగ్టన్ వెళ్ళి, రాయబారి పదవిని స్వీకరిస్తారు. శ్రీ చాగ్లా భార్యను, కుమార్తెను తీసుకొని వెళ్లారు. 'ప్రజల కుభాకాంక్షలతో, యీ పదవికి వెళ్తున్నాను. ఇది నాకు సగం విజయాన్ని చేకూరుస్తుంది.' అని విమానాశ్రయంలో ప్రతికావిలేఖరులతో ప్రసంగిస్తూ వీరు తెలిపారు.

బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు, పురప్రముఖులు, శ్రీ చాగ్లాకు వీడ్కోలు యిచ్చారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. షా, విరికిపూలమాల వేశారు.

గోవాలోని భారతీయ ఖైదీలను విడిపించే కృషి

బొంబాయి, ఆక్టోబరు 27: గోవాలోని భారతీయ ఖైదీలను వదిలిపెట్టే విషయమై పోర్చుగల్ అధికారులతో సంప్రదింపులు జరిపేందుకు గోవా వెళ్తూ, న్యూఢిల్లీలోని ఆరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ ఫలా ఎల్-అబీదీ ఇవాళ్టి ఇక్కడికి వచ్చారు. ఇక్కడినుంచి కొద్దిసేపటిలో ఆయన గోవా వెళ్తారు.

170 లక్షల జనాభా ఉన్న రుమేనియా యీ పదకొండేళ్లలోను ఎంతో అభివృద్ధి సాధించిందనీ, దీనిని చూసి మనమంతా ఎంతో ఆలోచించదగినదీ ఉన్నదనీ మూలవియా అన్నారు.

ఆక్కడి పెద్దపెద్ద ఫ్యాక్టరీలలో 18, 14 ఏళ్ళ పిల్లలు పని చేస్తున్నారటం తాము చూచామన్నారు.

అంతర్జాతీయ వ్యవసాయబ్యాంకు

ఆహార వ్యవసాయసంస్థ ప్రాంతీయసభ సూచన

న్యూఢిల్లీ, ఆక్టోబరు 26: వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలను పెంపొందించి, క్రయ విక్రయసౌకర్యాలను ఎక్కువ చెయ్యడానికి వీలుగా అంతర్జాతీయ వ్యవసాయ బ్యాంకునూ, ఆహార ధాన్యాలను ఇంకా ఎక్కువగా పండించేందుకు, సులభంగా ఎగుమతులు పప్పయి కొనడానికి అంతర్జాతీయ ఎగుమతుల పప్పయి సంస్థనూ ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించవలసిందిగా, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ, వివిధ దేశాలకూ సిఫార్సుచేసింది. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ కౌంసిలు ఆసియా, దూరప్రాచ్య దేశాల ప్రాంతీయ సభ టోకియోలో ఇటీవల జరిగింది. పైనివరించిన దేశాలలో 1953 నుంచి 1956 దాకా కొనసిన వాటికంటే కొంచెం ఎక్కువ ఆహారధాన్యాలే పండించినా, 1957-58లో తిరిగివ ఆహారధాన్యాలను పండించవని ఆసభలో తేలుతుంది.

ఆహారధాన్యాల ధరలు పెరిగి ప్రజల ఆర్థికస్థితి దెబ్బతినకుండా ఉండాలన్నా, పుష్కారమైన ఆహారం, సుష్ఠుగా లభించాలన్నా ఈ దేశాలలో ఇంకా త్వరితగతిన ఎక్కువ ఆహారధాన్యాలు పండించడం అవసరం అని ఆ నివేదికలో సూచించారు. ఈ ప్రాంతంలోని వివిధ దేశాలలో వరిపంట సీతిగతులను నివేదికలో పమిశ్రీంచారు. ఒక దేశంలోని వ్యవసాయదారుల అనుభవాలను ఇంకొకరు తెలుసుకోవడానికి ఇటువంటి ప్రాంతీయసభలు ఉపయోగపడుతవి.

1960 లో భారతదేశంలో జరుగనున్న 'వ్యవసాయ సంతపట్ల పభిభాల ఆసక్తి ప్రకటించింది. సంతను ఏర్పాటు చేసే కృషిలో చక్కగా పహకరిస్తాం అని వివిధదేశాల ప్రతినిధులూ వాగ్దానం చేశారు.

ఈసభలలో పాల్గొన్న వివిధదేశాలలోనూ ఆర్థికాభ్యున్నతి ప్రణాళికలు అమలు జరుగుతున్నవి. ఆర్థికాభ్యున్నతికి ఆహారధాన్యాలను ఎక్కువగా పండించి, పరిశ్రమలకు అవసరంఆయ్యే ముడివసువులను ఇంకా ఎక్కువగా పప్పయి చేయడం అవసరం. కనుక ప్రణాళికలను తయారుచేసే సందర్భంలో వివిధ దేశాలలో వ్యవసాయాభివృద్ధికిగల భౌకర్యాలనూ-అవకాశాలనూ వివరంగా సేకరించడం అవసరం అని అభిప్రాయపడారు.

ఒకరి అభిప్రాయాలనూ, అనుభవాలనూ ఇంకొకరు తెలుసుకుని, ఇప్పటికంటే భాగా సహకరించుకోవడానికి ఈ సభలను అవకాశం కల్పించాలని ఈ సంగతిని ఆలోచించండవసరమని ఈ దేశాలకు చెందిన పాంశికి నిపుణుల సమావేశం ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు. మూడవ పంచవర్ష ప్రణాళికను తయారుచేసే సందర్భంలో ఈ నిపుణుల సమావేశం భారతదేశానికి ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

తమ తమ దేశాలలో వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలను, విధానాలను నిర్దేశించే సందర్భంలో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సభలో ఉపన్యసించారు.

కాశ్మీర్‌లో పౌర స్వాతంత్ర్యాలు

బక్షీ రషీద్ వివరణ

హైదరాబాదు, ఆక్టోబరు 27:— కాశ్మీర్ రాష్ట్రంలో పౌర స్వాతంత్ర్యాలు లేవనడం నిజంకాదు అని ఆ రాష్ట్రం జాతీయ మహాసభ కార్యదర్శి బక్షీ అబ్దుల్ రషీద్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

కాశ్మీర్ డెమాక్రాటిక్ పక్షం నాయకులు శ్రీ సాదిక్ ప్రభృతులు ఈ రకం ఆరోపణలు చేస్తున్నారు. ఆ ఆరోపణలను ఖండిస్తూ, శ్రీ సాదిక్ ప్రభృతులకు మంత్రిపదవులు ఇవ్వలేదని జాతీయ మహాసభలోంచి విడిపోయారనీ, కొత్తమనుష్యులకుఉద్యోగాలిచ్చే నిమిత్తం పీకిని రద్దులుకోవలసి వచ్చిందని శ్రీ బక్షీ రషీద్ వివరం చేశారు.

శ్రీ సాదిక్ గారి కాశ్మీర్ డెమాక్రాటిక్ పక్షానికి భారత కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నాయని, ఆ పక్షం నాయకులు చాలామంది ఈ మధ్య అమృత్‌సర్‌లో జరిగిన కమ్యూనిస్టు మహాసభకు హాజరైనారనీ గూడా బక్షీ రషీద్ తెలియజేశారు.

మున్నార్ ప్రాంతంలో కార్మికుల సమ్మె

కొనసాగించ నిర్ణయం

కొట్టాయం, ఆక్టోబరు 26: కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని మున్నార్ ప్రాంతంకలో ఏమ్మె జరుపుతున్న తోటల పనివారివాయకులు నేడు ఇక్కడ సమావేశమై సమ్మె కొనసాగించడానికి నిర్ణయించారు.

యాజమానులు ఆవలంబించిన 'పనాయ నిరాకరణ' వైఖరిపట్ల నిరసనగా అఖిలభారత (కేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధంగా ఉన్న దేవికోళం తోటలపనివారి సంఘాధ్యక్షురాలు (శీమతి రోపమ్మ పున్నూస్ (కాసనసభ్యురాలు) ఈ ఠరిన తేదీనుంచి నిరవధికంగా కొనసాగించాలనికూడా సమావేశంలో నిర్ణయించారు.

రాయబారాలద్వారా వివాదం పరిష్కరించుకోవడానికి యాజమానులకు మరొక అవకాశం కల్పించే నిమిత్తం సమ్మె నిలుపుచేయడానికి ఇతర ప్రాంతాలలోని తోటలపనివారు నిశ్చయించారు.

నేటి సమావేశంలో శ్రీమతి రోపమ్మ పున్నూస్, మున్నార్ సమ్మె సంఘ సమావేశకర్త శ్రీ ఎమ్. శంకరన్‌కుట్టి, కేంద్రమంత్రి (కేడ్ యూనియన్ కాంగ్రెసు (అఖిలభారత (కేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధసంస్థ) అధ్యక్షుడు శ్రీ బాలదండ్రపాణన్ (కాసనసభ్యుడు) (పభృతులు ప్రసంగించారు.

పంత్‌తో సంబూద్రిపాద్ చర్చ

త్రివేండ్రమ్, ఆక్టోబరు 27: కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. సంబూద్రిపాద్, కార్మికశాఖ మంత్రి శ్రీ టి. వి. థామస్ వేటిరాత్రి కేంద్ర కార్మిక మంత్రి పండిత గోవింద వల్లభ్ పంత్‌ను కలుసుకొన్నారు.

వాగుమున్నార్ ప్రాంతంలో పాడుతున్న తోటలపనివారి సమ్మెను గురించి పండిత పంత్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది. శ్రీ థామస్ ఆ ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితి కేంద్రమంత్రికి తెలియపరిచారట.



ఆ కార్యభారము మాపైనుంచండి...

మా డబోలయందు అన్నివిధములైన పదుకులున్నవి. ప్యాకింగ్ చేయబడినవి. ప్యాకింగ్ చేయబడనివి, పాధారణ వగం ప్యాకింగ్ చేయబడినవి—
రోడ్డు మీద సరఫరాకు పిద్దంగానున్నవి, చిన్న ప్యాకేజీలను, పెద్ద బేళ్లను, బుట్టలను, ప్యాకింగ్ చేయబడని యంత్ర పరికరములను, వ్యవసాయ కొరముట్లను, అన్ని వివిధ ఆకారములు సైజులలోనున్న పొర్సెల్సును మీరు చూతురు. కొన్ని బాగుగా ప్యాకింగ్ చేయబడివట్టివి, (తదితరమైన ప్యాకింగ్ చేయబడనట్టివి,) కాని వాటిని సరఫరాచేయునట్టి మా పిబ్బంది వాటన్నిటినీ సమాన శ్రద్ధతో బహు జాగ్రత్త వహించునట్లు తరిపీదు చేయబడియున్నారు. మా కాంట్రాదులు తమ పదుకులు భద్రముగా నున్నవని యెదురుచూదురు. అవి "దృఢనిర్మిత" గోడౌన్లయందు విలవ చేయబడి, బాగుగా గాలి ప్రవేశించునట్టి మూయబడియుండే రకపు లారీలతో సరఫరా చేయబడుచున్నవి. కచ్చితమైన పర్యవేక్షణలో అత్యంత శ్రద్ధతో వాటిని ఇండిలో ఎక్కించుట, దింపుట, జరుపబడును. అంతేగాక, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రములలో అల్లికవలె అనేక దూరమార్గములందు నడచుచున్నట్టి—మా రోజు వారీ పార్సెల్ సర్వీస్—ఎల్లప్పుడూ పేర్కొనబడిన ప్రకారం నడుపబడుచున్నది.

మీ సరకులను రోడ్డు మీద టి.వి.ఎస్. ద్వారా పంపుట నిజంగా చాలా శ్రేయస్కరము.



TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై

Aiyars-5-9

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor, S. Sambhuprasad.